సంచిక 4, సంపుటి 6 నవంబర్ 2011

India ECHOES
ONE WORLD ONE HUMANITY

శ్రీ రామ చంద్ర మిషన్®







# మాస్టరుగారి వారసుని నియామకం

## కోల్‌కత్తా, అక్టోబర్ 3, 2011

### వర్కింగ్ కమిటీ సభ్యులనూ, కొందరు ఆహ్వానితులను ఉద్దేశించి మాస్టరుగారు యిచ్చిన ప్రసంగం

నేను చెప్పినట్లుగా, ఈ రోజు నేను నా వారసుని నియమించదలచుకుంటున్నాను – ప్రతిపాదించి, నియమించడం అన్నమాట. ఎందుకంటే నేనిప్పుడు 85 వ సంవత్సరంలోకి ప్రవేశించాను. కాబట్టి ఇదే సరైన సమయం అని అందరూ అర్థం చేసుకోగలరు. ఈ ప్రతిపాదన, నియామకం బాబూజీ మహారాజ్‌చే ఆశీర్వదింపబడినది. దీనిని అవసరమైనప్పుడూ వినియోగించేలా ఒక లిఖితపూర్వక రహస్య పత్రంలా ఉంచటమే కాకుండగా, జనసమక్షంలో ప్రకటించమని నన్ను ఆదేశించడం జరిగింది. దీని వల్ల ఆ వ్యక్తి జనానికి అలవాటవుతాడు. అతనే వారసుడన్న వాస్తవాన్ని క్రమక్రమంగా జనం జీర్ణించుకోగలుగుతారు. సమయం వచ్చినప్పుడు అది అకస్మాత్తుగా జరిగిన మార్పుగా తోచకుండా ఉంటుంది. ఇలా చేయడమే విజ్ఞత అనిపిస్తుంది. అయినా నా వద్ద వ్రాతపూర్వకమైన పత్రం కూడా ఉంది; దాన్ని చివర్లో ఎవరినైనా చదవమని కోరతాను.

ఎవరి భుజస్కందాలపై ఈ గురుతర బాధ్యత పడనున్నదో ఆ వ్యక్తిలో ఈ బాధ్యత వహించటానికి ఎంతో విజ్ఞత కావాలి. ఎంతో ఓర్పు కావాలి. ఎంతో ప్రేమ కావాలి. అన్నిటికంటే ముఖ్యం ఏ పనైనా చేసే ముందు దీర్ఘమైన ఆలోచన చేయగలగడం ఉండాలి. దూకే ముందు చూసి దూకు, ఒకటికి రెండుసార్లు ఆలోచించు అని సాధారణంగా చెప్తూంటారు. కాని సహజ మార్గంలో మనం రెండు సార్లు ఆలోచించడమే కాదు, ఎన్నో, ఎన్నెన్నో సార్లు ఆలోచించవలసి ఉంటుంది. ఇక మనం ధనాన్ని ఖర్చు పెట్టేటప్పుడు, ప్రజాక్షేమం కోసం మనకప్పగించబడిన ప్రజాధనాన్ని మనం ఖర్చు పెడుతున్నామన్న సత్యం పట్ల అత్యంత జాగరూకత, స్పృహ వహించాలి. నేను పేరు చెప్పబోయే ఈ వ్యక్తికి ఈ లక్షణాలు గనుక లేకపోయినట్లయితే, అవి అతను పెంపొందించుకోవాలి. లోపల సాహస గుణం ఉండాలి; బయట స్నేహం, సోదర భావం ఉండాలి. నేను అనుసరించటానికి బాబూజీ నాకు యిచ్చిన భోధనను నా జీవితం అంతా అనుసరించాను. అదేమిటంటే, "ఎవరినీ నమ్మనూ వద్దు, నమ్మకపోవడమూ వద్దు. పని చేయడానికి ఎంపిక చేసినవారిని కేవలం వారి పనిని చూసి నిర్ధారణకు రావాలి. పనిలోకి తీసుకునేప్పుడు గాని, పని నుండి తొలగించవలసి వచ్చినప్పుడు గాని తీసుకోవలసిన నిర్ణయాలు కేవలం వారు చేసిన పని యొక్క ఫలితాలపైనే ఆధారపడుండాలి. అసలు ఎటువంటి దురభిమానాలూ ఉండకూడదు. కుల, మత, జాతి, లింగ, వర్గ, భాషాపరమైన ఎటువంటి దురభిమానాలూ ఉండకూడదు.

కాబట్టి ఈ భారాన్ని తన భుజస్కందాలపై మోయబోయే వ్యక్తి ఈ విషయాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలి. మాస్టర్ అతనికి దీర్ఘాయువు, శక్తి, ధైర్యమూ ప్రసాదించుగాక! ఇవన్నీ అతనికి అవసరమవుతాయి. ఎందుకంటే నేను ఈ మిషన్‌కు వారసునిగా నియమింపబడినప్పుడు, మిషన్ చిన్నదిగా ఉండేది. కాని నా తరువాత వచ్చే వారసుడికి సంభాళించడానికి ప్రపంచవ్యాప్తమైన చాలా పెద్ద సంస్థ ఉంటుంది. ఇది ఇంకా వృద్ధి చెందుతుంది కూడా; మరి బాబూజీ సందేశాలను యథాతథంగా తీసుకున్నట్లయితే ఈ వృద్ధి చెందడం అనేది ఇలా కొనసాగుతూనే ఉంటుంది. ప్రస్తుతం సంస్థ వృద్ధి చెందుతున్న దశలో ఉంది, ఇది ఎంతకాలం ఇలా కొనసాగుతుందన్నది నాకు తెలియదు; ఆ దివ్యప్రణాళికపై ఆధారపడి ఉంటుంది.

నేను నా వారసునిగా ప్రకటిస్తున్న వ్యక్తి శ్రీ కమలేష్ పటేల్.

...ఇప్పుడు నేను ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభ్యాసులందరినీ కోరేది ఇదే – ఈ వారసునిగా నియమించిన వ్యక్తికి మీరందరూ ఎటువంటి దురభిమానాలూ లేకుండా తమ సంపూర్ణ సహకారాన్ని యివ్వాలి; ఆతని పనిని బట్టి అతన్ని అంచనా వేయండి గాని, అతని గతాన్ని బట్టి గాని, అతని నుండి మీరు అపేక్షిస్తున్నదాని బట్టి గాని అంచనా వేయకండి; అతనెలాంటివాడో దాన్ని బట్టి, ఏ విధంగా ఉండబోతున్నాడో దాన్ని బట్టి, ఏమి చెయ్యబోతున్నాడో దాన్ని బట్టి, అతన్ని నిర్ణయించండి. ఆతనికి హృదయపూర్వక సహకారం లభించటం, సంస్థ ఆరోగ్యానికి, భవిష్యత్తులోని ఎదుగుదలకూ చాలా ముఖ్యం. అంటే ఈ సంస్థ ద్వారా అతను మీకందించగలిగే సేవలకు చాలా ముఖ్యం. నేను మిమ్మల్ని కోరుతున్నది అదే.

మీ అందరూ ధన్యులగుదురుగాక!

## మాస్టర్ పర్యటనలు

### ఢిల్లీ, ఆగష్టు 16 – 18, 2011




ఆగష్టు 16 న విమానప్రయాణం ద్వారా మాస్టర్ ఢిల్లీకి, చెన్నై నుండి సాయంత్రం సుమారు 7:30 కు చేరుకున్నారు. ఎయిర్ పోర్ట్‌లో దాదాపు వంద మంది, వారికి సాదరంగా స్వాగతం పలికారు. వారి ప్రయాణం ఎలా జరిగిందని అభ్యాసీలు అడగగా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉన్న మాస్టర్ గారు, "సంస్కారాల్ని భరించినట్లే ప్రయాణాన్ని కూడా భరించాలి" అని నవ్వుతూ అన్నారు. కొంత సేపటి ప్రయాణం తరవాత మాస్టర్ ఒక అభ్యాసీ సోదరుని ఇంటికి వచ్చి అక్కడ ఉన్న అభ్యాసీలకు సత్సంగాన్ని నిర్వహించారు. సాయంత్రమంతా వారు తనదైన శైలిలో ఛలోక్తులతో గడిపారు. రాత్రి భోజనానంతరం బాబూజీ ముని మనమరాలికి ఆడపిల్ల పుట్టిందన్న విషయం తెలిసిన మాస్టర్ గారు, తాను చెన్నై నుండి ఢిల్లీకు విమానంలో ప్రయాణం చేస్తున్నప్పుడే తనకు ఆ విషయం తెలిసిందని తన ప్రియతమ గురుదేవుల ముని మనమరాలికి 'దేవయాని' పేరు పెట్టాలనే ఆలోచన తనకు కలిగిందని ఆయన అన్నారు.

మరునాడు ఉదయాన మాస్టర్ గారు సత్సంగాన్ని నిర్వహించి, తరవాత ఢిల్లీలోని ఆశ్రమానికి సంబంధించిన ఆస్తి మొదటి ఫేజ్ రిజిస్ట్రేషన్ పనులలో నిమగ్నమైనారు. రిజిస్ట్రేషన్ తరవాత అక్కడ ఉన్నవారందరినీ ప్రేమతో పలకరించి ప్రసాదాన్ని అందరకూ పంచారు. సాయంత్రం 6:30 గంటలకు సత్సంగ్ నిర్వహించారు. రాత్రి భోజనానంతరం TTK సంస్థలో తాను గడిపిన రోజులను గురించి మాట్లాడుతూ తనదైన శైలిలో హాస్యోక్తులతో అందరినీ ముంచెత్తారు. సంభాషణల నడుమ " ప్రేమ లాగే నిజాయితీ కూడా వన్ వే రోడ్డు మాత్రమే. కాని నిజాయితీకి ప్రతిఫలంగా వచ్చేది, నిజాయితితో ఉండగలిగే సామర్థ్యం కలిగిఉండడమే" అని తెలిపారు.

ఆగష్టు 18 న మాస్టర్ కొందరు అభ్యాసీలతో ముచ్చటించి ఆ మధ్యాహ్నం హైదరాబాద్ కు ప్రయాణమయ్యారు.

### హైదరాబాద్, ఆగష్టు 18 – 23

మాస్టర్ గారు హైదరాబాద్ కు రాగానే కాన్హా శాంతివనం ప్రాజెక్ట్ రిజిష్టేషన్ పనుల కొరకు సేరుగా గచ్చిబౌలికు వెళ్ళారు. మాస్టర్ గారి కన్నా నాలుగు సంవత్సరాలు పెద్దవారైన , మాస్టర్ ప్రిసెప్టర్ అయిన తరవాత మొదటిసారిగా మాస్టర్ వద్ద సిట్టింగ్ తీసుకున్న సోదరులు శ్రీనివాసరావ్ కాషింపుర్కర్ ను చూసి మాస్టర్ ఎంతగానో ఆనందించారు. వారితో మాస్టర్ గారి కలయిక, సంభాషణలు ఎంతో మృదువుగా ఉన్నాయి. రాత్రి భోజనానంతరం పిల్లలు డైనింగ్ టేబుల్ వద్ద చేరి తమ మాస్టర్ తాతతో ఛలోక్తులను పంచుకున్నారు. మాస్టర్ గారు కూడా కొన్ని హాస్యోక్తులతో ప్రతిస్పందించారు.



ఆగష్టు 19 ఉదయం సత్సంగం తరవాత కాన్హా ప్రాజెక్ట్ టీమ్ ను కలసి డాక్యుమెంట్లను పరిశీలించారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అనంతరం అక్కడ ఉన్నవారితో మాట్లాడుతూ ఒక సోదరిని ముందు రోజు నీవు ఎక్కడ ఉన్నావని అడిగారు. అందుకామె తన మనస్సు స్థిమితంగా లేనందున కనిపించలేదని సమాధానమిచ్చింది. నీకు నాపై కోపం వచ్చిందా అని అడుగుతూ, బాబూజీ మహరాజ్ అన్న మాటలను చెప్పసాగారు – నీవు నీ భర్త పట్ల, భార్య పట్ల, పిల్లల పట్ల కోపంతో ఉండడానికి వీలు లేదు కానీ నీ గురువు పట్ల నీకు కోపం ఉండవచ్చును; ఎందుకంటే ఎటువంటి పర్యవసానాలు లేనిది, కేవలం గురువు పై కలిగిన కోపానికి మాత్రమే.

ఆగష్టు 18, ఉదయం బ్రేక్ ఫాస్ట్ అనంతరం మాస్టర్ కాన్హా శాంతి వనానికి బయలుదేరారు. ఆ భూమినంతటినీ శుభ్రపరచి బొప్పాయి, జొన్న, వరిని నాటారు. ఒక చెట్టు చుట్టూరా చిన్న కాటేజ్‌ను ఒక దానిని నిర్మించారు. మాస్టర్ గారు బయట కూర్చుని ఈ భూమి స్కెచ్ ను పరిశీలించారు. ఆ స్థలంలో మాస్టర్ గారు మొదటి సత్సంగాన్ని నిర్వహించి, ఇకపై క్రమం తప్పకుండా ఆదివారం సత్సంగాలు జరపడానికి అనుమతి ఇచ్చారు. ఆ ప్రాంతానంతటినీ తిరిగి చూసి అక్కడ జరుగుతున్న, చేస్తున్న పనులను, తీరును చూసి ప్రశంసించారు. తరవాత సోదరులు మధు కొత్తపల్లి ఇంటికి వెళ్ళి మధ్యాహ్న భోజనానంతరం విశ్రాంతి తీసుకున్నారు.

మాస్టర్ గారు ఆశ్రమానికి వెళ్ళడానికి చాలా ఆరాటపడుతూ ఉన్నారు. మధ్యాహ్నం 3:30 కు బయలుదేరి జోనలాశ్రమానికి సాయంకాలం 6 గంటలకు చేరుకున్నారు. దాదాపు 4000 మంది అభ్యాసీలు ఆనందంతో స్వాగతం పలికారు. ఎంత క్రమశిక్షణతో ఉన్నారో అని ఎవరో ప్రస్తావించగా, ఈ పరిస్థితికి చేరుకోడానికి అభ్యాసీలకు చాలా కాలం పట్టిందని నవ్వుతూ అన్నారు. ఆయన ర్యాంప్ పై నడుస్తుండగా పిల్లలు శుభాకాంక్షలను బిగ్గరగా తెలిపారు. మాస్టర్ వారి వైపు తిరిగి సహజమార్గం మనలను నిశ్శబ్దత పాటించాలని బోధిస్తుందని అన్నారు.

ఆగష్టు 21 న అభ్యాసీలతో పూర్తిగా నిండి ఉన్న ధ్యానమందిరంలో మాస్టర్ గారు ఉదయం సత్సంగాన్ని, సాయంత్రం సత్సంగాన్ని నిర్వహించారు. సాయంకాలం పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు, ఒక కథక్ నృత్య ప్రదర్శన జరిగాయి.





22 న మాస్టర్ ఉదయం 7:30 లకు సత్సంగాన్ని నిర్వహించిన అనంతరం భజనల ఆలాపన జరిగింది. ప్రార్థన సరైన రీతిగా ఎలా చేయాలనే ప్రశ్నకు జవాబిస్తూ ఇలా అన్నారు "మీరు ఎవరి కోసమైతే ప్రార్థించాలనుకుంటున్నారో, వారిని పసిపాపను చేతుల్లోకి తీసుకున్నట్లుగా తీసుకుని, వారిని మాస్టర్ గారి ముందుంచి మాస్టర్ వీరి పట్ల మీ దయ చూపండి" అని ప్రార్థించండి అంతే. సాయంత్రం సత్సంగం తరవాత సోదరి సౌమ్య నృత్య ప్రదర్శన జరిగింది.

23వ తేదీన మాస్టర్ ఎయిర్‌పోర్ట్ కు బయలుదేరారు. కేవలం స్థలం రిజిస్ట్రేషన్ నిమిత్తమై మీరు ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందా, ఆ పనిని ఎవరికైనా అప్పగించవచ్చును కదా అని వారిని ఒక అభ్యాసి అడుగగా, మీ అందరినీ చూడాలనే ఇష్టంతో వస్తూంటాను అని మాస్టర్ అన్నారు.

## ఆగష్టు 23 – 30, 2011

మాస్టర్ 23 సాయంత్రం ఢిల్లీకు తిరుగు ప్రయాణమై వెళ్ళారు.

ఎయిర్‌పోర్ట్ లో అభ్యాసీలు ఎప్పటిలానే వారికి ఆదరంగా స్వాగతం పలికారు. మాస్టర్ గారి సాన్నిధ్యంలో రోజులు గడుస్తూ కాలం ఎలా నడిచిందో ఎవ్వరికీ తెలియలేదు. మాస్టర్ గారిని, అవిశ్రాంతంగా ఆఫీసులో పనిచేస్తూ , అభ్యాసీలతో మాట్లాడుతూ , సత్సంగాలను నిర్వహిస్తూ, తన ఆధ్యాత్మిక సంపదను తన గురుదేవుల సందేశాల ద్వారా అందరికీ అందిస్తూ,తన కృపను అందరిపై కురిపించడాన్ని ఆయనకు సమీపంలో ఉన్నవారు గమనించగలరు.

ఆగష్టు 27 న మాస్టర్ గుర్గావ్ ఆశ్రమానికి వెళ్ళి మరునాడు ఉదయం అధిక సంఖ్యలో అక్కడ ఉన్న అభ్యాసీలకు సత్సంగాన్ని నిర్వహించారు. అభ్యాసీలను కలుస్తూ ,ఆరుగురికన్నా ఎక్కువ మంది చంటి పిల్లలకు పేర్లు కూడా పెట్టారు. తరవాత ఆయన అక్కడ నుండి సిటీ కు బయలుదేరారు.

ఆగష్టు 29 న న్యూఢిల్లీ లో కొత్త ఆశ్రమం రెండవ ఫేజ్ రిజిష్ట్రేషన్ కు వెళ్ళారు. తన గురుదేవుల కార్యాన్ని నిర్వర్తించడంలోని ఆనందం, ఉత్సాహంగా వారిలో స్పష్టంగా కనిపిస్తోంది. ఇంటికి తిరిగి వచ్చిన తరవాత ఈ ఫేజ్ రిజిస్ట్రేషన్ పూర్తయినందుకు మీకు చాలా సంతోషం కలిగి ఉంటుంది అని ఒక సోదరుడు అడిగిన ప్రశ్నకు మాస్టర్ చిరునవ్వుతో " ఇది భవిష్యత్ కోసం, కానీ నేను వర్తమానంలో చెయాల్సింది ఇంకా చాలా ఉంది" జవాబిచ్చారు. ఆ వెంటనే అక్కడున్నవారందరికీ సత్సంగాన్ని నిర్వహించారు.

## చెన్నై ఆగష్టు 30 – సెప్టెంబర్ 30

మాస్టర్ ఆగష్టు 30 న చెన్నై కు డిల్లీ నుండి తిరిగి వచ్చారు.

31 న ఉదయం కాటేజ్ వద్ద ఉన్న అభ్యాసీల కు సత్సంగాన్ని ఇచ్చారు. సత్సంగం అయిన మరు క్షణమే ఒక అభ్యాసి ఈ రోజు రంజాన్ సుదినం కాబట్టి సిట్టింగ్ కావాలని అడగగా నేను ఇప్పుడే సిట్టింగ్ ఇచ్చాను, బాగా ఆలసిపోయి ఉన్నాను అని అన్నారు. కాసేపు నిశ్శబ్దంగా ఉండి వారికి ఐదు నిమషాల తరవాత సిట్టింగ్ ఇస్తానని అన్నారు. తన వ్యక్తిగతమైన అసౌకర్యాన్ని ఏ మాత్రమూ పట్టించుకోకుండా అందరి కోరికలను వారెలా తీర్చుతున్నారో అనేది ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది.

సెప్టెంబర్ సెలంతా మాస్టర్ చెన్నైలో చాలా వరకూ మనప్పాక్కంలోనే గడిపారు.సాయంకాలం పూట తన బెడ్ రూమ్ నుండి కాటేజ్ వెనుకకు కొద్ది సేపు నడవడం తరవాత కాటేజ్ ముందు కూర్చోవడం ప్రతీ రోజూ ఒక దినచర్యగా దీన్ని పాటించారు.మాస్టర్ సెప్టెంబర్ 16 న ఉదయం 7 గంటలకు సేవలు సిద్దంగా ఉన్న కొత్త లైబ్రరీ బిల్డింగ్ ను ప్రారంభించి ప్రసాదానికి తన ఆశీస్సులను అందచేసి లైబ్రరీ వాలంటీర్లకు పంచారు. 25 న గార్డెన్ ఆఫ్ హార్ట్స్ అభ్యాసీలు మాస్టర్ గారిని రాత్రి బోజనానికి ఆహ్వానించారు. వాళ్ళు ఆ ఏర్పాట్లను బేస్మెంట్లో ఏర్పాటు చేసారు. అక్కడ ఉన్నవారికి మాస్టర్ గారు ఒక సందేశాన్ని ఇచ్చారు. ముఖ్యంగా తల్లితండ్రులు తమ పిల్లలను ఎలా పెంచాలి అనే విషయంపై మాట్లాడారు. ఈ ప్రసంగం మిషన్ వెబ్ సైట్ లో త్వరలో అందరికీ అందుబాటులో రానుంది.







## కోల్‌కత్తా, సెప్టెంబర్ 30 – అక్టోబర్ 8, 2011

సెప్టెంబర్ 30 మాస్టర్ కోల్‌కత్తాకు 3:40 నిమషాలకు వచ్చారు. ఒకటిన్నర సంవత్సరాలనుండి వారి రాకకై తపనతో ఎదురు చూస్తున్న అభ్యాసీలందరు ప్రేమాదరాలతో కూడిన స్వాగతాన్ని మాస్టర్ గారికి పలికారు. సుమారు 1500 మంది అభ్యాసీలు అక్టోబర్ 3 వ తేదీ కల్లా ఆశ్రమానికి చేరుకున్నారు. మాస్టర్ అక్టోబర్ 1, 2 తేదీలలో ఉదయం సత్సంగాలను నిర్వహించారు.

తూర్పు ప్రాంతం వారికి నిర్వహిస్తున్న జి.ఎస్.టి. పరిచయ కార్యక్రమం ఒకటి అదే సమయంలో ఉంది. 1, 2 తేదీలలో జరిగిన ఈ కార్యక్రమంలో, సి.ఐ.సి., జెడ్.ఐ.సి., లకు, కొందరు ప్రిసెప్టర్లకు కూడా నిర్వహించారు. జి.ఎస్.టీ. లోని అనేక కార్యరీతుల గురించి ఆయా సంభందిత ప్రతినిధులు పాల్గొన్నవారికి సంక్షిప్తంగా వివరించడం జరిగింది.

అక్టోబర్ 2 న పిల్లలు కవ్వాలి,సోదరీలు గర్భా నృత్యాన్ని ప్రదర్శించారు. మాస్టర్ కార్యక్రమాన్ని ఎంతో ఆస్వాదించి ఒక గ్రూప్ ఫొటో కు కూడా అంగీకరించారు.అభ్యాసీలందరితో కలసి డైనింగ్ హాల్లో రాత్రి భోజనాన్ని స్వీకరించవలసినదిగా కిచెన్ వాలంటీర్లు కోరగా మాస్టర్ అందుకు కూడా అంగీకరించారు. అక్కడ ఉన్న అభ్యాసీలందరకూ మరువలేని ఆనందమైన సాయంకాలమది.

అక్టోబర్ 3 సాయంకాలం వర్కింగ్ కమిటీ ప్రొసీడింగ్స్ ను తానే స్వయంగా నిర్వహించారు. సమావేశం తరవాత తన జీవితకాలం అనంతరం సోదరులు కమలేష్ డి.పటేల్ ను తన ఆధ్యాత్మిక వారసునిగా, మిషన్ ప్రెసిడెంట్ గా నియామకాన్ని ప్రకటించారు. మాస్టర్ వెను వెంటనే ప్రపంచవ్యాప్తంగా అన్ని కేంద్రాల అభ్యాసీలకు ఈ సమాచారం అందచేయడానికి ఒక వీడియో సందేశాన్ని రికార్డ్ చేసి మిషన్ వెబ్ సైట్లో విడుదల చేశారు. సాయంకాలం 5 గంటల సత్సంగంలో మాస్టర్ ఈ నియామకాన్ని ప్రకటించి సోదరులు కమలేష్ పటేల్ ను అభ్యాసీలందరకూ పరిచయం చేశారు.

5 వ తేదీ ఉదయం సోదరులు కమలేష్ పటేల్ సత్సంగాన్ని నిర్వహించి సాధన ప్రాముఖ్యత పై ప్రసంగించారు. మాస్టర్ సోదరులు అజయ్ భట్టర్ నివాసానికి వెళ్ళి 8 వ తేదీ వరకూ అక్కడనే ఉండి తరవాత గౌహతి కు బయలు దేరారు.

## గౌహాతి, అక్టోబర్ 8 – 10, 2011

మాస్టర్ గారు పద్దెనిమిది సంవత్సరాల అనంతరం ఇక్కడకు విచ్చేస్తున్నందున భారతదేశం ఉత్తర–ఈశాన్యరాష్ట్రాల వారు చాలా కాలం నుండి ఎదురు చూసిన రోజుగా ఈ రోజును చెప్పవచ్చును.

9 వ తేదిన మాస్టర్ సిటీకు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న జోనల్ ఆశ్రమ స్థలంలో రోజంతా గడిపారు. ఆ ప్రాంతం పచ్చదనంతో, కొండలతో చుట్టు ముట్టి ఉంది.సాంప్రదాయమైన బిహూ నృత్యంతో మాస్టర్ గారు స్వాగతింప బడ్డారు.

సత్సంగం తరవాత మాస్టర్ గారిని ఉత్తర–ఈశాన్య ఏడు రాష్ట్రాలు, ఒక్కొక్క రాష్ట్రం వారిగా సాంప్రదాయ రీతిగా వారికి స్వాగతం పలికారు. తన ప్రసంగంలో ఏడు సంఖ్య సౌందర్యాన్ని సంగీతస్వరాలు ఏడింటి తో పోల్చుతూ, ఒక్క స్వరంతో రాగం పూర్తి కాదని, ప్రతీ ఒక్క స్వరం ముఖ్యమైనదేనని అన్నారు. మనం విభిన్న రాష్ట్రాలు,విభిన్న సంస్కృతులు,బాషలకు చెందిన వారమైనప్పటికీ మనమందరమూ ఒక్కటే అనే సత్యం ప్రకారం మన లక్ష్యమొక్కటేనని అందుకు ఏకత్వ భావన మనందరలో తప్పక ఉండాలని అన్నారు.


సత్సంగం తరవాత మాస్టర్ రిజిష్ట్రేషన్ పనులను పూర్తిచేశారు. సాయంకాలం సత్సంగం తరవాత జోనలాశ్రమానికి " జ్యోతి" అని పేరు పెట్టి ప్రతీ ఆదివారం ఇక్కడ సత్సంగాలను నిర్వహించాలని ఆదేశించారు.

10 వతేదీన గౌహతి సిటి ఆశ్రమం ధ్యానమందిరాన్ని ప్రారంభించారు. ఆయన సత్సంగాన్ని నిర్వహించి అక్కడున్నవారందరినీ ఉద్దేశిస్తూ" సాధన ఒక జీవన మార్గం. ప్రాణానికి ఊపిరి లాంటిది.భౌతిక శరీరానికి ఆహారం ఎలా అవసరమో, ఆధ్యాత్మిక శరీరానికి ప్రాణాహుతి అంతే అవసరం. ఆధ్యాత్మిక శరీరం పట్ల శ్రద్ద వహించనట్లయితే ఆత్మ మరణిస్తుంది" అని ప్రసంగించారు.



సంచిక 4, సంపుటి 6 నవంబర్ 2011
శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్





## డిల్లీ, అక్టోబర్ 10 – 13, 2011

మాస్టర్ అక్టోబర్ 4 న రాత్రి 7:30 కు గౌహతి నుండి డిల్లీకి విమానం ద్వారా చేరుకున్నారు. సుమారు వంద మంది అభ్యాసీలు వారికి స్వాగతం పలుకగా ఉత్తేజపూరితంగా ఉన్న మాస్టర్ అక్కడ ఉన్నవారందరనీ ఉల్లాసంగా పలకరించారు. ఒక సోదరుని ఇంట రాత్రి భోజనం అనంతరం తన సహజశైలితో, విజ్ఞతతో, హాస్యోక్తులతో అందరినీ ముగ్దులను చేశారు.

మరునాడు గుర్గావ్‌లోని ఆశ్రమానికి సాయంత్రం 4 గంటలకు చేరుకున్నారు. రాగానే బయట లాన్లో కూర్చుని అక్కడ ఉన్నవారితో దాదాపు అరగంట సేపు ప్రేమతో సంభాషణలు జరిపారు. లాన్లో స్థాపించిన ఒక విగ్రహం గురించి ఎవరో అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ఆ విగ్రహం ద్రోణాచార్యునిదని, గుర్గావ్ పేరు వాస్తవానికి ' గురు గ్రామ్' అనే పదం నుండి వచ్చినదని (ఈ "గురు గ్రామ్" చారిత్రాత్మకంగా ద్రోణాచార్యుని స్వగ్రామం) తెలిపారు.మాటల మధ్యలో సోదరులు కమలేష్ పటేల్ ను తన వారసునిగా ప్రేమతో పరిచయం చేసారు. తరవాత సత్సంగాన్ని నిర్వహించారు.

అక్టోబరు 12 న 2:30 కు మాస్టర్ గారు ధ్యానమందిరానికి విచ్చేసి సత్సంగాన్ని నిర్వహించారు. అభ్యాసీలు రావడం కొనసాగుతుండడంతో మాస్టర్ కొంత సేపు మాట్లాడడానికి నిశ్చయించుకున్నట్లుగా ఉన్నారు .సరైన పద్ధతి, సాధన పట్ల వైఖరుల ప్రాధాన్యతలను స్పష్టీకరిస్తూ సోదరులు కమలేష్ పటేల్ ను అక్కడున్నవారందరికీ పరిచయం చేస్తూ తన ఉపన్యాసాన్ని ముగించారు. సత్సంగం తరవాత మాస్టర్ రెండు వివాహాలను జరిపారు. అక్టోబర్ 13 న మాస్టర్ ఉదయానే తయారయ్యి 6:30 కు అక్కడ ఉన్నవారికి సత్సంగాన్ని నిర్వహించారు.వెనువెంటనే సుమారు 8:30 కు బ్రేక్ ఫాస్ట్ తరవాత ఎయిర్‌పోర్ట్ కు బయలుదేరారు.

## దుబాయ్

మాస్టర్ దుబాయికు మధ్యాన్నం 1:15 గంటలకు చేరుకుని సోదరులు సంజయ్ మెహరీష్ ఇంటికి 2:30 కు చేరుకున్నారు. డిల్లీ నుండి కొందరు అభ్యాసీలు వెంట రాగా మాస్టర్ చాలా చురుకుగా ఉన్నారు. 14 వ తేదీ కల్లా ప్రపంచవ్యాప్తంగా సుమారు 1050 మంది అభ్యాసీలు రాగా వారిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కువైట్, ఇరాన్, బహ్రైన్, ఒమన్, పాకిస్తాన్, ఇండియా, ఆఫ్రికా, యూరప్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దేశాల నుండి వచ్చిన వారు ఉన్నారు.

మాస్టర్ 14 ఉదయం సత్సంగం తరవాత సోదరులు కమలేష్ పటేల్ ను పరిచయం చేసి – 'మార్పు కొరకు ప్రార్థించండి – మీరే మార్పుగా మారండి' (ప్రే ఫర్ ఛేంజ్ – బి ది ఛేంజ్) సెమినార్ ను ప్రారంబించారు.

15 ఉదయం సత్సంగం తరవాత మాస్టర్ గ్లోబల్ సెర్వీస్ టీమ్ జి.ఎస్.టి. ని ప్రిఫెక్ట్ సమావేశంలో పరిచయం చేశారు. బాబూజీ కాలంలో చిన్నగా, సంస్థాపరమైన రూపం సామాన్యంగా ఉన్న మిషన్ ఇప్పుడు ఎంతో ఎదిగిందని ఆయన వివరించారు.

..... "కాబట్టి మరలా నేను మీకందరకూ చెపుతున్నాను, మీ పట్ల నాకున్న బాధ్యత ఒక రకంగా దీపాన్ని వెలిగించడం లాంటిది.అది వెలిగేటట్లు చేయడానికి నూనె లేదా అలాంటిదేదైనా వేసి వత్తిని సరి చేయడం అనేది మీ బాధ్యత.మీరందరూ వంద శాతం అందుకు సహకారాన్ని అందించాలని అది కేవలం ఈ రోజుకే కాకుండా భవిష్యత్తులో కూడా ఉండాలని నేను మీ అందరినీ ప్రార్థిస్తున్నాను. అందు కొరకు ఉన్న వీళ్ళని గ్లోబల్ సర్వీస్ గ్రూప్ అని పిలుస్తాము. వాళ్ళు మీకు ఉత్తరువులను ఇవ్వడానికి లేరు.మీకు బోధించడానికి లేరు, మీకేమైనా సమస్యలు ఉంటే అవేమిటో తెలుసుకోడానికి ఉన్నారు. వాటిని ఎలా పరిష్కరించాలి, అందుకు ఏం చేయాలి, ఈ విషయంలో భారతదేశంలో నా అనుభవం ఏమిటి, ఇరాన్ లో నీ అనుభవం ఏమిటి, టింబక్టూ లో నీ అనుభవం ఏమిటి, చూశారా ఇది పూర్తిగా పరస్పరం తెలుసుకోడానికి ఉన్న సౌకర్యం మాత్రమే, పనిని, మన అనుభవాలను పంచుకునే సదుపాయం. ఈ కార్యం వచ్చిన అవగాహనతో భవిష్యత్తులో దేనినైనా మెరుగుపరచగలుగుతాం.

మాస్టర్ ఇరాన్, యూఏ ఈ, సెంటర్ నుండి వచ్చిన అభ్యాసీలను కలుసుకున్నారు. వారితో జరుపుతున్న సంభాషణల నడుమ ఇలా అన్నారు" కోరుకోవడంలో, ప్రేమించడంలో చాలా వ్యత్యాసం ఉంది. నాకు ఒక మాస్టర్ కావాలి? నేనిప్పుడు మాస్టర్ ను ప్రేమిస్తున్నాను, కాబట్టి నేను విధేయత పాటిస్తాను. కాబట్టి సహజమార్గంలో విధేయత అనేది దశా దేశాలు లేదా అలాంటి నియమాల నుండి రాదు: మనం ప్రేమిస్తాము కాబట్టి విధేయతతో ఉంటాము. విధేయత అనేది హృదయం నుండి వస్తుంది, మేధస్సు నుండి లేదా భయం నుండి కాదు ప్రేమ నుండి వస్తుంది."

మాస్టర్ అక్టోబర్ 22 న ముంబైకి బయలుదేరి అక్కడి నుండి 25 న అహ్మదాబాద్ కు పయనమవుతారు.

# విరుద్ధ నగర్, తమిళనాడు




## పూర్తి రోజు కార్యక్రమాలు

21 ఆగష్ట్ న విరుద్ధనగర్లో గల చిన్నవల్లికులమ్ ఆశ్రమానికి ZiC, టి. వి. విశ్వనాథరావు , రీజనల్–కో–ఆర్డినేటర్ సోదరులు ప్రకాష్ విచ్చేశారు. విరుద్ధనగర్, చిన్నవల్లికులమ్, అరుప్పుకొట్టై, కరియపట్టి, కోవిల్పట్టి, శ్రీవిల్లిపుత్తూర్, రాజపాళయం, శివకాశి సెంటర్ల నుండి దాదాపు ఏభై మంది అభ్యాసీలు ఆ రోజంతా జరిగిన కార్యక్రమాలలో పాల్గొన్నారు.

ఉదయం సత్సంగం తరవాత సో. ప్రకాష్ ప్రేరణ కలిగించే విధంగా ఉపన్యసించారు. బ్రంచ్ తదుపరి 'అభ్యాసీ యొక్క శ్రేష్ఠమైన లక్షణం', అనే అంశంపై సాగిన గ్రూప్ చర్చలు ఎన్నో విషయాలను వెలికితీసాయి. మాస్టర్ గారి సాన్నిధ్యాన్ని, మార్గదర్శకాన్ని తాము ఎన్నో సందర్భాల్లో తెలుసుకోగలిగామని అభ్యాసీలు స్పష్టపరచారు. సాయంకాలం సత్సంగంతో ఆ రోజు కార్యక్రమాలు ముగిసాయి.

## గౌహాతి

ఎన్నో ప్రయత్నాల తదుపరి యువత కార్య సాధనకు ప్రతిరూపాన్ని సెప్టెంబర్ 3న గౌహతి సెంటర్ వారు అక్కడ జరిగిన ఒక రోజు కార్యక్రమాలలో వీక్షించారు. ఎకోస్ ఇండియా సెప్టెంబర్ సంచికలోని అంశాలను ప్రధానంగా ఎంచుకుని ఒక స్లైడ్ షోను ఉదయం సత్సంగం తరవాత ప్రదర్శించారు. కొత్తగా సాధనను చేపట్టిన అభ్యాసీలకు సాధనాపరంగా వారికి గల సందేహాలను బ్రంచ్ తరవాత ఒక సదస్సులో నివృత్తి చేశారు. ఎంతో కాలం నుండి సాధన చేస్తున్న అభ్యాసీలు కూడా సాధనలో తమకు గల సందేహాలు నివృత్తి చేసుకోవడం గమనార్హం. SMSF వారు తయారుచేసిన స్లైడ్ ల సహాయంతో ఏర్పాటుచేసిన సదస్సు ఆలోచనను రేకెత్తించే విధంగా ఉండడమే కాకుండా పాల్గొన్నవారికి తమకు లబ్ధి చేకూరిందనే భావాన్ని వారిలో కలగచేసింది. విరామం తరవాత వాతావరణాన్ని తేలికపరుస్తూ అభ్యాసీలు అందరూ పాల్గొనే విధంగా ఒక ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. సాయంకాలం అల్పాహారం తరవాత 4 గంటలకు సత్సంగం నిర్వహించడమైనది.

## త్రిస్సూర్

సెప్టెంబర్ 4 న త్రిస్సూర్ యోగాశ్రమం ఒక రోజు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది అదే రోజు ఓనమ్ పండగ కూడా కలసి వచ్చింది. మాస్టర్ గారి



ప్రసంగాలు, "హృదయంలోని శాశ్వతతేజం", "మానవాళి భవిష్యత్తును మార్చండి", అనే కార్యక్రమాలను ప్రదర్శించారు. cic, సో. టి. పి. నారాయణ్, జయప్రకాష్ లు అంశాలను అభ్యాసీలకు మళయాళంలో అనువదించి చెప్పారు. నూతనంగా ఏర్పాటు చేసిన గ్లోబల్ సర్వీస్ టీమ్, మిషన్ కార్యక్రమాలు, మరియు సత్కోల్ ఆశ్రమానికి, క్రెస్ట్, రిట్రీట్ సెంటర్ లకు విచ్చేయవలసిన ప్రాధాన్యతలకు సంభంధించిన విషయాలను అందరితో పంచుకున్నారు. అరగంట సమయం గోల్డెన్ సైలెన్స్ ను కూడా అందరూ పాటించారు.

## దేవకొట్టై, తమిళనాడు



దాదాపు 81 మంది అభ్యాసీలు తమిళనాడు సెంటర్లైన రామనాథపురం, పరం కుడి, మనమదుర్రై, శివగంగై వారు దేవకొట్టై సెంటర్ కు వచ్చారు.

ఉదయం 10 గంటలలకు ఓపెన్ హౌస్ తో కార్యక్రమం ప్రారంభమయ్యింది. సో ఎస్. మరియా సెల్వరాజ్, స్వాగతోపన్యాసమిచ్చారు. స్థానికంగా ఉండే ప్రజలు దాదాపు ఏభై మంది ఇక్కడకు రాగా వారందరికీ మిషన్ కార్యకలాపాల గురించి సంక్షిప్తంగా వివరించడం జరిగింది. మానవాళి సృష్టికి గల లక్ష్యం , మతం, సాధన ప్రాముఖ్యత, అభ్యాసీ పాత్ర, మాస్టర్ గారి పాత్ర, సహజమార్గ ధ్యానావశ్యకత, విషయాలపై ఈ సెంటర్ల నుండి వచ్చిన ప్రిఫెక్ట్లు మాట్లాడారు. మధ్యాన్నం జరిగిన సదస్సులో అభ్యాసీలు తమ తమ అనుభవాలను అందరితో పంచుకున్నారు. సాయంకాలం జరిగిన సత్సంగంతో ఆ రోజు కార్యక్రమం ముగిసింది.



## సేవ ద్వారా పురోగతి, ముంబై

సెప్టంబర్, అక్టోబరు మాసాల వారాంతాలలో ఉదయం పది గంటల నుండి సాయంత్రం నాలుగున్న వరకూ ముంబై లోని స్దానికంగా ఉన్న అనేక ప్రాంతాలలో 'సేవ ద్వారా పురోగతి' పై ఒక వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఒక్కో కార్యక్రమానికి సగటున ఇరపై మంది అభ్యాసీలు హాజరైన ఈ కార్యక్రమాలలో అభ్యాసీలకు ప్రేరణ కలిగించడం పై, మిషన్ లో వాలంటీర్ వర్క్ విషయాలను అందరితో పంచుకోవడం పై, సేవభావన పట్ల సరైన వైఖరిని, పని చేయుటలో ని మార్గదర్శక నియమాలు – సమాచారం మొదలైన విషయాలపై దృష్టి సారించారు.

సెప్టంబర్ పదకొండవ తేదీన జల్గావ్ లో జరిగిన ఈ కార్యక్రమానికి జల్గావ్, సమీప సెంటర్ ల నుండి ముప్పై మంది అభ్యాసీలు హాజరయ్యారు. ఇక్కడ ప్రదర్శించిన స్లైడ్ లు ఇంగ్లీష్లో ఉన్నందున హిందీలో, మరాఠీలో అనువదించి వివరించారు. అభ్యాసీలందరూ అమితమైన ఉత్సాహంతో పాల్గొన్న ఈ కార్యక్రమం సత్సంగముతో ముగిసింది.

## అంతర్జాతీయ శాంతి దినోత్సవం, గుజరాత్

సెప్టంబర్ 21 అంతర్జాతీయ శాంతి దినోత్సవం సంధర్భంగా గుజరాత్ లోని 21 ప్రాంతాలలో ప్రార్దనా సమావేశాన్ని ఏర్పాటు చేయగా

525 మంది అభ్యాసీలు, 1600 మంది అతిధులు ఇందులో పాల్గొన్నారు.

జామ్ నగర్లో నాలుగు ప్రాంతాలలో ఏర్పాటు చేయగా అభ్యాసీలతో కలిపి 400 మంది హాజరయారు .భావ్ నగర్లో 400, పోర్ బందర్లో 50 మంది హాజరయ్యారు. కడి నందు ఒక స్కూల్ నందు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి 225 అభ్యాసీలు, అతిధులు పాల్గొన్నారు. 60 మంది భుజ్ సెంటర్ కు, అదే సంఖ్యలో రాజ్ కోట్ సెంటర్లో కూడా పాల్గొన్నారు. ఆహ్వానపత్రికలు, బ్యానర్లు, ప్రజంటేషన్ మెటీరియల్, మొదలైనవి పదిహేను రోజుల ముందుగానే రూపొందించారు. అభ్యాసీ కుటుంబాలకు, స్నేహితులకు ఆహ్వానపత్రికలను పంచారు. పాల్గొనేవారందరి లబ్ది కోసం గుజరాతీలో విశ్వప్రార్దనను ముద్రించి ప్రదర్శించిన బ్యానర్, ప్రార్దనను గుర్తుంచుకోవడానికి అందరకూ ఎంతో దోహదం చేసింది.



## సంకల్పాన్ని ఉపయోగించుట, ముంబై

సంకల్ప బలం అంశంపై సెప్టెంబర్ 4 న ముంబై సెంటర్ నందు ఒక సదస్సును ఏర్పాటు చేయగా 45 మంది అభ్యాసీలు దీనిలో పాల్గొన్నారు.స్వాగతోపన్యాసంతో సదస్సు ప్రారంభమై, మాస్టర్ గారి పై ఒక పాట, తరవాత పరిచయాలతో కొనసాగింది. సంకల్పశక్తి అంశంపై హిందీ, ఇంగ్లీష్ లోని మాస్టర్ గారి ఆడియో, వీడియో లను ఈ కార్యక్రమంలో చెర్చారు. ఇదే అంశం గల సహజమార్గ సాహిత్యాన్ని పాల్గొన్నవారికి అందచేశారు. ఇకపై తాము సాధనను అత్యంత శ్రద్దతో, జాగరూకతతో చేస్తామన్న అభ్యాసీల ధృఢనిశ్చయంతో ఈ కార్యక్రమం ముగిసింది.

## దశనియమాలపై దృష్టిసారింపు, గడగ్, ఉత్తర కర్నాటక

కర్ణాటక, హుబ్లీ కు సమీపాన గల గడగ్ నందు ఒక రోజు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, దీనికి 53 అభ్యాసీలు పాల్గొన్నారు. ఉదయపు సత్సంగంతో సదస్సు ఆరంభమయ్యింది. దశనియమాలు చెప్పినట్లుగా మన జీవితాలను సమతుల్యపరచుకోవడంలో క్యారెక్టర్ ఫార్మేషన్ ప్రాముఖ్యతను స్పష్టపరచారు. ప్రతీ ఒక్క నియమానికి మన మాస్టర్ల జీవితాలను ఉదాహరణలుగా వివరించారు. మధ్యాన్నభోజనాంతరం పిల్లలు పాటలను పాడి వినిపించారు.హస్తకళలను కొన్నింటిని ప్రదర్శించారు. అందరికీ దన్యవాదాలను తెలుపుతూ ఈ సదస్సు ముగిసింది.





## రాజస్థాన్– యువతకు స్ఫూర్తిదాయక కార్యక్రమాలు

సెప్టెంబర్ 4 న రాజస్థాన్ జోన్ , జైపూర్ లో యువతకు చైతన్యపూరితమైన ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విభిన్న సెంటర్ల నుండి దాదాపు 70 యువత పాల్గొన్న ఈ సమావేశానికి నియమితులైన కోఆర్డినేటర్లు కొన్ని అంశాలపై ప్రజంటేషన్ లను ఇచ్చారు. అవి

- సహజమార్గం పై సరైన అవగాహన ఏమిటి? దానిని యువతకు ఏ విధంగా అందచెయాలి?
- యూత్ కోఆర్డినేటార్ గా మీ సెంటర్ లలో మీరు ఏర్పాటుచేస్తున్న కార్యక్రమాలు ఎమిటి?
- సహజమార్గ వెబ్ సైట్ నుండి సమాచార వనరులు.
- క్రెస్ట్ ఖరగ్పూర్, బెంగుళూర్ యూత్ సెమినార్లపై అవగాహన.

వివిధ సెంటర్లలోని యువతను ఒకే వేదిక పై ఏకీకృతం చేసి అందరూ కలసికట్టుగా తమ తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ, సోదరభావనను పెంపొందించడానికి అవకాశాన్ని కలిగించడమే ఈ వర్క్ షాప్ ప్రధాన ఉద్దేశ్యం. సెంటర్లలో యువత కార్యక్రమాలలో తమ అనుభవాలను అందరితో పంచుకోవడం, ప్రశ్నోత్తరాల సదస్సులను ఏర్పాటు చేయడం, అందుకు సంభందించిన వీడియో ప్రదర్శన పద్ధతులను ఇక్కడ అవలంభించారు. సాయంకాలం ఏర్పాటు చేసిన "లైఫ్ స్పేసెస్" అనే కార్యక్రమం వ్యక్తిగత, కుటుంబ, వృత్తి, మిషన్ పరంగా మన జీవితాలను ఎలా మలచుకోవాలో, ఎలా ప్రవర్తించాలో బోధించింది. సెమినార్ సాయంత్రం సత్సంగంతో ముగింపుకు వచ్చింది.

అక్టోబర్ 9 న భిల్వారా లో యువత కార్యక్రమాన్ని, సహజమార్గానికి సరైన అవగాహన ఏమిటి ? దానిని యువతకు ఏ విధంగా అందించాలి ? అంశంపై నిర్వహించారు. పాల్గొన్న పది మంది ఈ అంశం పై తమ అభిప్రాయలను తెలిపారు.

అజ్మీర్ లో యూత్ కోఆర్డినేటర్ మూడు రోజుల వర్క్ షాప్పు ఒకదానిని " "ఆత్మ పరిణతి" అనే అంశంపై ఆగష్టు 20–22 తేదీలలో ఏర్పాటు చేశారు.ప్రిఫెక్ట్ సోదరులు వికాస్ స్నేహపూరిత వాతావరణంలో సమకూర్చిన ఈ కార్యక్రమం , ప్రతీ రోజూ సత్సంగంతో ప్రారంభమయ్యి సత్సంగంతో ముగిసాయి.

నిర్మొహమాటంగా సాగిన ఈ కార్యక్రమంలో ఇతరులలోని తప్పులేమిటి? నాలో తప్పులేమిటి? అనే ఆత్మావలోకన సదస్సులో పాల్గొన్నవారు సమస్య అనేది బయట లేదని తనలోనే ఉన్నదనే సత్యాన్ని తెలుసుకున్నారు. అంతే కాకుండా వ్యక్తులలో ఇదివరకెన్నడూ బయటపడని, మెప్పుదల లేని సరి కొత్త లక్షణాలను బయల్పరచింది. వారి హృదయాలు తెరవబడి పరిష్కారాలు అంతరంగం నుండి బయటకు ప్రవహించసాగాయి. డైరీ రైటింగ్, లక్ష్యాన్ని పొందడం ఎలా?, ఆధ్యాత్మిక జీవితపు ఎంపిక? అంశాలు సాధనపై మరింత దృష్టి సారించడాన్ని స్పష్టపరచాయి. తమ సోదరి సోదరులను గుర్తించడమే కాకుండా ముఖ్యంగా తమను తాము మరింతగా తెలుసుకోవడానికి ఈ వర్క్ షాప్ సహాయాన్నందించింది.

## ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్

### టిప్టుర్, కర్ణాటక

సెప్టంబర్ 24–25 తేదీలలో కర్ణాటక దక్షిన జోన్ లో 137 మంది అభ్యాసీలకు కన్నడంలో రెండు రోజుల రెసిడెన్షియల్ " స్పందన : ఫ్యాకల్టి డెవలప్మెంట్ ప్రోగ్రామ్ " ను నిర్వహించారు. మిషన్ ప్రతినిధులుగా సహజమార్గ సాధనను, తత్వాన్ని స్వచ్ఛమైన రీతిలో వ్యక్తపరచే విధంగా అభ్యాసీలు సునిశితత్వాన్ని అభివృద్ధి చెందడంపై ఈ వర్క్‌షాప్ దృష్టి సారించింది. భావ వ్యక్తీకరణ నైపుణ్యతలను అభివృద్ది చేసుకోవడం ,ఆధ్యాత్మికాభిలాషకులను సహజమార్గానికి పరిచయం చేసేటప్పుడు పూర్తి విషయపరిజ్ఞానాన్ని వారికి అందచేయడం, ఫ్యాకల్టీగా వృద్ధి చెందడానికి నిరంతరమైన స్వీయపురోగతి అంశాలపై సదస్సును అనుభవజ్ఞులైన శిక్షణ పొందిన వారు నిర్వహించారు. శిక్షణ నిచ్చు వారి నేతృత్వంలో ప్రయోగాత్మకంగా పాల్గొన్నవారికి గ్రూపులలోనే శిక్షణను నిర్వహించడమైనది.ముందుగా తమకు కేటాయించిన అంశాలపై కొందరు ప్రజంటేషన్ లను చూపగా వారికి గల నైపుణ్యతలను, ఇంకా మెరుగుపరచుకోవలసిన వాటిని నిర్ణాయక మండలి నుండి అభిప్రాయాలను స్వీకరించారు. మిషన్ లోని వివిధ ఫ్యాకల్టీ అవకాశాలకు వారు పరిచయం చేయబడి, వారి వారి సెంటర్ లలో వారి సెంటర్ ఫంక్షనరీస్ తో చర్చించి కార్యకలాపాలను రూపొందించవలసినదిగా వారికి సూచించడమైనది.

సహజమార్గాన్ని వ్యాప్తి చేయగలమనే దృఢనిశ్చయం తమలో ఈ వర్క్ షాప్ కలగచేసిందని పాల్గొన్నవారు అన్నారు. వారిలో చాలా మంది మాస్టర్ గారి కార్యంలో పాల్గొనడానికి తమ సెంటర్లకు నూతనోత్తేజంతో వెనుతిరిగారు.










## వర్క్ షాప్ ఫర్ చిల్డ్రన్, చెన్నై

అక్టోబరు 9 న ఎనిమిది నుండి పన్నెండు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు హస్తకళ ల వర్క్ షాప్ ను ఒక దానిని చెన్నై లో నిర్వహించగా దాదాపు తొంభై మంది పిల్లలు ఉల్లాసభరితంగా ఉత్సాహంతో పాల్గొన్నారు. దీపావళి కార్డ్లు, ఫొటో ఫ్రేమ్లు, వాల్ హేంగిగ్స్, బర్త్ డే కార్డ్స్, కలర్ ఫుల్ గాగుల్స్, మొదలైనవాటిని పిల్లలు తయారు చేశారు. వీటిని చాలావరకూ వ్యర్ధ పదార్ధాలతో తయారు చేసినవి. టీ – షర్ట్ పై అందమైన బొమ్మలను, స్ఫూర్తిదాయకమైన కొటేషన్లను చిత్రీకరించారు. ప్రకృతి సంరక్షణకు పాలిథీన్ బ్యాగ్ల వాడుక నిషేదాన్ని తెలిపే సందేశాన్ని సృజనాత్మకంగా ఊహించి బ్యాగ్ లపై అందంగా చిత్రీకరించారు. వినోదపూరిత వాతావరణంలో విలువలను నేర్చుకోవడానికి పిల్లలు ఎంతో ఉల్లాసంగా ఉన్నారు.

## కొత్త సెంటర్, తమిళనాడు

తిరుపూర్ లోని కరుమత్తమ్ పట్టి నందు ఆగష్టు 28 న ఒక కొత్త సెంటర్ ను ప్రారంభించారు. ఉదయం సత్సంగంతో ప్రారంభమయిన ఈ కార్యక్రమానికి సోదరులు టి. వి. విశ్వనాథ్ రావ్ స్వాగతోపన్యాసం ఇస్తూ తిరుపూర్ సెంటర్ అభివృద్ధికి అభ్యాసీలు చేసిన కృషిని గుర్తుచేస్తూ ఈ సెంటర్ అభివృద్ధికి కూడా అభ్యాసీలు భక్తిశ్రద్ధలతో తగిన ప్రయత్నం చేయాలని అది మరిన్ని సెంటర్లకు దారి చూపేదిగా ఉండాలని అన్నారు.ఒక ఓపెన్ హౌస్‌ను నిర్వహించి సహజమార్గ ముఖ్యాంశాలను వివరించిన ఫలితంగా అందు పాల్గొన్నవారిలో చాలా మంది సాధనను చేపట్టాలనే తమ ఉత్సుకతను వ్యక్తపరచారు.

## నూతన ధ్యాన మందిరం, నైనిటాల్, ఉత్తరాఖండ్

సెప్టెంబర్ ఎనిమిదవ తేదీన వాస్తవమైన ఒక కల ఫలించే రోజుకు ఆవిష్కరణ జరిగింది. పై భాగాన ఒక సోదరునికి నివాస వసతితో, 150 మంది అభ్యాసీలు కూర్చోవడానికి సరిపడా ధ్యానమందిరం అది.ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన ఒకరోజు పూర్తి కార్యక్రమాలలో పిల్లలు పాటలు పాడడం, భజనల ఆలాపన, పద్యాలను చదవడం చేశారు, హృదయానికి హత్తుకునే ప్రసంగం కూడా చేయబడింది. ధ్యానమందిరాన్ని అంకితం చేయడాన్ని చూసిన స్థానిక అభ్యాసీలలో మరింత ప్రేరణ కలిగింది.

## సౌశీల్య నిర్మాణం, తిరుప్పూర్

తిరుప్పూర్, చెట్టిపాలెయం ఆశ్రమంలో 'కేరెక్టర్ ఫార్మేషన్' పై ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సోదరులు రవి సుబ్బియన్ ఆగష్టు 14–15 తేదీలలో ప్రత్యేక అభ్యర్ధన కారణంగా యుక్తవయస్సు అభ్యాసీల ఒక చిన్న సమూహానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.

ఆదివారం 14న ఉదయం సత్సంగం తరవాత 'ఆత్మవిశ్లేశణ' పరీక్షతో ఈ కార్యక్రమం ఆరంభమయ్యింది. ఆత్మావలోకనం చేసుకోవడానికి దోహదపడే పదమూడు ప్రశ్నలను శిక్షణ తీసుకునే వారికి అందచేయబడింది. తమ కేరెక్టర్ను తీర్చిదిద్దడంలోని ప్రయత్నాలను వ్రాయవలసినదిగా వారిని కోరడమైనది.



ఈ అంశంపై మాస్టర్ గారిప్రసంగాలలోని కొన్నింటిని, విశ్పర్స్ ఫ్రం ది బ్రైటర్ వరల్డ్ నుండి సంబంధిత సందేశాలను అందరితో పంచుకోవడం జరిగింది. నిజాయితీగా, సత్యసంధతతో మెలగడమే క్యారెక్టర్ ఫార్మేషన్ కాదనే స్పష్టమైన అవగాహన అందరిలో కలిగింది. కానీ ప్రతీ పరిస్థితిలో పాటించవలసిన ప్రాధమిక సిద్ధాంతాలు గా వీటిని పరిపూర్ణమైన సమతుల్యత కలిగిన వ్యక్తిగా మనం మారడానికి అన్ని పరిస్థితులలోను తప్పక పాటించాలి అనే భావన అందరిలో కలిగింది.

మాస్టర్ గారిచ్చిన అంతరంగంలోని ఆధ్యాత్మిక స్థితి బాహ్య ప్రవర్తనకు తప్పక సరితూగాలని కూడా వివరించడం జరిగింది. 15 న క్యారెక్టర్ ఫార్మేషన్ కు సాధనాలు ఏమిటి, సంకల్ప శక్తిని విఫలం చేసేదేమిటి? అనే విషయం పై చర్చలు జరిగాయి. తదుపరి స్వీయావలోకనం జరుపగా అందరూ కూడా తమలోని వ్యతిరేక భావనలను, లోపాలను గుర్తించడంలో నిమగ్నులయ్యారు. మాస్టర్ గారు మన నుండి ఆశిస్తున్నదాని ప్రకారం మనమందరం ఎలా మారాలి అనే దానికి ఒక నిర్ధిష్టమైన అవగాహనను ఇది అందరిలో కలిగించింది. పాల్గొన్నవారందరూ సంతోషంగా, దృడవిశ్వాసంతో, ఈ కార్యక్రమంలో తాము నేర్చుకున్నదాని అమలుకు ప్రయత్నాలను చేపట్టాలనే ఆతృతతో ఉన్నారు.


సంచిక 4, సంపుటి 6 నవంబర్ 2011
శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

# కాంతి కేంద్రం

## మైసూర్ ఆశ్రమం, దక్షిణ కర్ణాటక





ఖసూర్ ఆశ్రమం. నంజన్‌గుడ్, టి. నర్సపుర, హున్‌సుర్, మాండ్య, మడికేరి, పెరియపట్న సమీప సెంటర్లకు ప్రాంతీయ ఆశ్రమం. ఈ సెంటర్ల కు సంభందించిన ఐడి కార్డ్ కొఆర్డినేషన్, పబ్లికేషన్ డిస్ట్రిబ్యూషన్, మొదలైన కార్యక్రమాలను మైసూర్ సెంటర్ చేపట్టింది. ఆశ్రమం అభ్యాసీల ప్రాంతీయ సమావేశాలకు, వర్క్ షాప్ లకు శిక్షణా సదస్సులకు ఉపయోగిస్తున్నారు.

### మాస్టర్ గారి కేంద్ర సందర్శనం

మైసూర్ సెంటర్ 1950 సంవత్సర కాలంలో ప్రారంభమయ్యింది. 1965 డిసెంబర్ లో బాబూజీ మహరాజ్ మైసూర్ కు విచ్చేసి శ్రీ మంజనాథ్ అయ్యర్ ఇంట్లో బస చేశారు.మార్చ్ 16, 1985 లో గోవిందరావ్ మొమోరియల్ లో జరిగిన ఫౌన్ డర్స్ డే సెలబ్రేషన్స్ కు మాస్టర్ మైసూర్ విచ్చేసారు. మరలా ఏప్రెల్ 17–18, 2002 న మాస్టర్ మైసూర్ కు విచ్చేసి ములకనాడు భవన్ లో సత్సంగాన్ని నిర్వహించారు. 2002 లో 16 ఎకరాల స్థలాన్ని మైదానహళ్ళి ( యెల్వాల) లో తీసుకోగా దానిలో ఎనిమిది ఎకరాలు ఆశ్రమానికి, మరో ఎనిమిది ఎకరాలు అభ్యాసీల గృహాలకు కేటాయించారు. ఏప్రిల్ 2, 2002 న మాస్టర్ భూమిని మిషన్ కు అంకితం చేశారు. మరో 3 ఎకరాల 32 గుంటల స్థలాన్ని 2005 లో తీసుకోవడం జరిగింది.

ఆ తరవాతనే తాత్కాలిక ధ్యానమందిరాన్ని, కిచెన్ బ్లాక్ ను, ఒక ఆఫీస్ రూమ్ ను, నిర్మించారు. ఫిబ్రవరి 16, 2004 న 1000 అభ్యాసీల సమక్షంలో మాస్టర్ గారు కొత్త పాత తరాల వారిని ఉద్దేశిస్తూ," వయస్సులో పెద్దవారి విజ్ఞత, అనుభవం మనకు కావాలి అలానే యుక్తవయస్సులోని వారి శక్తి, ఆదర్శం, వారు చేయతలచిన దానిని చేయతగిన సమర్థత మనకు కావాలి, పెద్దవారు ఆలోచించి మాట్లాడాలి : పిల్లలు అందుకు కష్టపడి పని చేయాలి అంటూ పాతకొత్త తరాల ప్రాధాన్యత గురించి మాట్లాడారు.

అక్టోబరు 2004 న మాస్టర్ మైసూర్ వచ్చినప్పుడు అదే సమయాన అక్కడ జరుగుతున్న యూత్ సెమినార్లో మాట్లాడుతూ ఆయన ఇలా అన్నారు, "బాబూజీ మహరాజ్ మనకు మొదటి సిట్టింగ్ ఇచ్చినప్పుడు దాన్ని వారు బీజాన్ని నాటడం అని అన్నారు. మన హృదయాలలో వారు తనను బీజ రూపంలో ఉంచుతారు. అందుకే యోగవిధాన పరిభాషలో హృదయాన్ని హృదయయోని అని అంటారు. అది సరికొత్త జీవనానికి నాంది. భక్తి శ్రద్ధలు, సాధన ధ్యానాలతో నీటిని పోసినట్లయితే ఆ బీజం మొలకెత్తి అక్కడ నీవు నీలోనే ఒక సరి కొత్త మానవునిగా మరల ఉనికిలోకి వస్తావు.

మాస్టర్ గారికి ఒక కాటేజ్ ను ధ్యానమందిరానికి ఒక పక్కగా నిర్మించారు. డిశంబరు 2006 న మాస్టర్ ఇక్కడకు విచ్చేసి కొన్ని గంటలు ఇక్కడ గడిపారు.

### ఈనాటి ఆశ్రమం రూపురేఖలు

ఈ రోజున మైసూర్ ఆశ్రమం 500 పైగా అభ్యాసీలతో ఉండగా ఆదివారం సత్సంగానికి 150 మంది హాజరవుతున్నారు. దాదాపుగా 1000 అభ్యాసీలకు సరిపడా ధ్యానమందిరాన్ని నిర్మించడానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. దాదాపు 500 మామిడి, బొప్పాయి, జామ, వంటి పండ్ల మొక్కలను నాటారు. కూరగాయల తోటను, ల్యాండ్‌స్కేప్ గార్డెన్ ను అభ్యాసీలు చక్కగా వాటిని సంరక్షిస్తున్నారు.





